అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక
సంపుటి: 01 సంచిక : 166. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ ఆదివారం.16.03.2025 పేజీలు:4, వెల:రూ.1.00

## గ్రూప్ -4లో ఉద్యోగం సాధించిన దివ్యాంగురాలికి సన్మానం..

జుక్కల్ : అమృత్ తెలంగాణ: జుక్కల్ మండలంలోని మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన ముక్తాబాయి అనే మహిళ 100% వికలాంగురాలుకు గ్రూప్ ఫోర్త్ లో ఇటీవల ఉద్యోగం జూనియర్ అసిస్టెంట్ గా సంపాదించినందుకు జుక్కల్ మండల ఎంపీడీవో శ్రీనివాస్ మరియు కార్యాలయ సిబ్బంది కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మారుమూల గ్రామం జుక్కల్ లోని మహ్మదాబాద్ గ్రామపంచాయతీ గ్రామానికి చెందిన ముక్తాబాయి పేద కుటుంబం నుంచి వచ్చిన అమ్మాయి , పుట్టుకతో ఆమె వికలాంగురాలు కావడంతో 100% వికలాంగురాలిగా ఉంది. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ ఫోర్త్. ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ వేయాగా జూనియర్ అసిస్టెంట్ గా సెలెక్ట్ అయింది. నిజామాబాద్ జిల్లాలోని కంచర్ల గ్రామం మొప్కాల్ మండలం లోని ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల యందు జూనియర్ అసిస్టెంట్ గా నేడు పదవి బాధ్యతలు చేపట్టడం జరిగింది. అందులో భాగంగా జుక్కల్ ఎంపిడిఓ కార్యాలయానికి వచ్చిన వికలాంగురాలికి సన్మానించడం జరిగిందని తెలిపారు .

## పింఛన్‌లో అవకతవకలు

ఖమ్మం.అమృత్ తెలంగాణ: మండలం పాపటపల్లి గ్రామానికి చెందిన శిగ యశోద నిరుపేద వ్యవసాయ కూలీ. ఆమె భర్త చనిపోయి పదేండ్లయింది. అప్పటి నుంచి వితంతు పింఛన్ కోసం అనేకమార్లు దరఖాస్తు చేసుకుంది. కానీ ఆమెకు ఎటువంటి పైరవీ చేసేవారు లేరు. ఒకవేళ ఎవరైనా పైరవీ చేసేందుకు ముందుకొచ్చినా యశోదకు డబ్బులు ఇచ్చుకునే స్థోమత కూడా లేదు. అలా ఆమె పింఛన్ పదేండ్లుగా దరఖాస్తులకే పరిమితమైంది. ఇదీ గ్రామంలోని యశోద సమస్య మాత్రమే కాదు. ఈ గ్రామంలో పింఛన్‌కు అర్హత ఉండీ అందని నిరుపేదలు పదుల సంఖ్యలో ఉన్నారు. వాళ్లు అనేక ఏండ్లుగా దరఖాస్తు చేసుకున్నా పింఛన్ రావట్లేదు. అన్నీ ఉన్న ఆసాములకు పింఛన్లు వస్తుండటం విమర్శలకు దారితీస్తోంది. ఈ ఊర్లోని ఒక ధనిక రైతుకు పింఛన్ వస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాళ్ల కుటుంబంలో అందరూ ఉన్నత స్థాయిలో ఉన్నవారే. అలాంటి వారికి వచ్చి అర్హులైన తమకు రాకపోవడమేంటని బాధితులు వాపోతున్నారు.

# 24 గంటల్లోనే రెండు గిన్నీస్ రికార్డులు

హైదరాబాద్ అమృత్ తెలంగాణ: నగరానికి చెందిన ఉషాలక్ష్మి బ్రెస్ట్ క్యాన్సర్ ఫౌండేషన్, కిమ్స్-ఉషాలక్ష్మి సెంటర్ ఫర్ బ్రెస్ట్ డిసీజెస్, బ్రహ్మకుమారీస్‌తో కలిసి యూట్యూబ్‌లో సరికొత్త రికార్డును నెలకొల్పాయి. ఇది 24 గంటల్లోనే రెండో గిన్నిస్ ప్రపంచ రికార్డు కావడం విశేషం. యూట్యూబ్‌లో రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన పాఠానికి 24 గంటల్లో అత్యధిక వ్యూస్ అనే అంశానికి ఈ రికార్డు వచ్చింది. గిన్నిస్ ప్రపంచ రికార్డు బహూకరణను ప్రపంచ వ్యాప్తంగా 6,218 మంది యూట్యూబ్‌లో చూశారు. 40 నిమిషాలకుపైగా స్పష్టమైన ప్రజెంటేషన్ ఇచ్చినందుకు డాక్టర్ రఘురామ్‌ను సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ (జిడబ్ల్యుఆర్)ను సమర్పించిన ఈ ఈవెంట్ ఆసియా పసిఫిక్ జడ్జి రిషినాథ్ అభినందించారు. ఆన్ సైట్‌లో "అతిపెద్ద రొమ్ము క్యాన్సర్ అవగాహన పాఠం" కొన్ని రోజుల కిందట డాక్టర్ రఘురామ్ సాధించిన మరొక గిన్నిస్ వరల్డ్ రికార్డ్. మొత్తంగా 24 గంటల్లోనే 11 వేల మందికి పైగా ఈ మెగా ఎవేర్‌నెస్ డ్రైవ్ ద్వారా లబ్ధిపొందారు. ప్రముఖ సర్జన్, పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఉషాలక్ష్మి బ్రెస్ట్ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, హైదరాబాద్‌కు చెందిన కిమ్స్-ఉషా లక్ష్మి సెంటర్ ఫర్ బ్రెస్ట్ డిసీజెస్ వ్యవస్థాపక డైరెక్టర్ డాక్టర్ పి.రఘు రామ్ అవగాహన పాఠాన్ని నిర్వహించారు. ఈ గిన్నిస్ ప్రపంచ రికార్డు ప్రజంటేషన్ కార్యక్రమానికి హాజరైన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. 50వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా "డాక్టర్ పి.రఘురామ్ 24 గంటల్లో 11 వేల మందికి రొమ్ముక్యాన్సర్‌పై అవగాహన కల్పించడం ద్వారా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ నుంచి రెండు రికార్డులు సాధించడం అభినందనీయం. ప్రతి ఏడాదీ 2 లక్షల కొత్త రొమ్ము క్యాన్సర్ కేసులు నిర్ధారణ అవుతున్నాయి. ఏడాదికి లక్ష మరణాలు సంభవిస్తున్నాయి. రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ అయిన ప్రతి ఇద్దరు మహిళల్లో ఒకరు దేశంలోనే ఉన్నారు. డాక్టర్ రఘురామ్ కొన్నేండ్లుగా తెలుగు రాష్ట్రాల్లో రొమ్ము క్యాన్సర్‌పై ప్రచారం చేస్తున్నారు. వినూత్న కార్యక్రమాల ద్వారా ఈ క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పిస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని 4వేల గ్రామాల్లో పెద్దఎత్తున జనాభా ఆధారిత రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమం చేపట్టారు" అని తెలిపారు. డాక్టర్



రఘురామ్ మాట్లాడుతూ.. "ఈ గుర్తింపును మా తల్లి, ఐదు నెలల కిందట ఈ ప్రపంచాన్ని వదిలేసిన రొమ్ము క్యాన్సర్ విజేత డాక్టర్ ఉషాలక్ష్మికి అంకితం చేస్తున్నాను. తగిన అవగాహన లేకపోవడం, సామాన్యులందరికీ స్క్రీనింగ్ కార్యక్రమం లేకపోవడం, క్యాన్సర్ చికిత్సల్లో అసమానత వల్ల మన దేశంలో 60 శాతానికి పైగా రొమ్ము క్యాన్సర్ కేసులు ముదిరిన దశలోనే బయటపడుతున్నాయి. ఈ వ్యాధి చుట్టూ ఉన్న సామాజిక సమస్యలను నివారించడానికి, మహిళలు ఈ వ్యాధిని త్వరగా గుర్తించాల్సిన అవసరంపై వారిలో సాధికారత కల్పించడానికి ఇదో చిన్న ప్రయత్నం" అని చెప్పారు. కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మెన్ డాక్టర్ బి.భాస్కరరావు మాట్లాడుతూ.. "కుటుంబానికి స్త్రీ ప్రధాన కేంద్రం అనే విషయాన్ని మరచిపోకూడదు. ఆమె బాగుంటేనే కుటుంబం బాగుంటుంది. 40 ఏండ్లు దాటిన తమ సన్నిహితులు, సన్నిహితులు వార్షిక స్క్రీనింగ్ మామోగ్రామ్ చేయించుకునేలా చూడాల్సిన బాధ్యత పురుషులపై ఉంది" అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘురామ్‌ను ఆస్కి చైర్మెన్ కె.పద్మనాభయ్య ఘనంగా అభినందించారు.

# జగదీష్‌రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేయండి: హరీశ్ రావు

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సస్పెన్షన్ పై పున పరిశీలించాలని మాజీ మంత్రి హరీశ్ రావు కోరారు. గవర్నర్ ప్రసంగారినికి అసెంబ్లీలో ధన్యవాదం తీర్మానం చర్చ సందర్బంగా హరీశ్ మాట్లాడారు. జగదీశ్ రెడ్డి దురుద్దేశంతో ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదన్నారు. జగదీష్ ఎక్కాడా ఏక వచనంతో మాట్లాడ లేదన్నారు. స్పీకర్ ఎన్నికల్లోనూ బీఆర్‌ఎస్ పూర్తి మద్దతు ప్రకటించిందని గుర్తు చేశారు. సభా సంప్రదాయాలను పాటించాలని తమ నాయకుడు కేసీఆర్ చెబుతుంటారని అన్నారు. బీఆర్‌ఎస్ నేతలకు అసెంబ్లీ, స్పీకర్ అన్నా ఎంతో గౌరవం ఉందన్నారు. జగదీష్ రెడ్డికి మైక్ ఇచ్చి ఉంటే వివరణ ఇచ్చే వారన్నారు.



బంగారు తెలంగాణతో దగా చేశారని కాంగ్రెస్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ ధ్వజమెత్తారు. ప్రశ్నించే వాళ్లను పదేళ్ల పాటు తొక్కిపట్టారని అన్నారు. పదేండ్ల మీ పాలన మీ నమ్మక ద్రోహానికి చిరునామా అని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి పాలించారు. పదేండ్లలో ప్రాజెక్టులు కడితే సంవత్సరం కాకముందే కూలిపోయాయని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలకు బీఆర్‌ఎస్ కన్నీళ్లే మిగిల్చిందన్నారు.

# తెలంగాణ అసెంబ్లీలో పల్లా రాజేశ్వర్ రెడ్డి వర్సెస్ భట్టి విక్రమార్క

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: తెలంగాణ శాసన సభలో శనివారం వాడివేడి చర్చ జరిగింది. ప్రతిపక్ష నేత, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై పలు ఆరోపణలు గుప్పించారు. ఎన్నికల హామీల్లో కేవలం 10 శాతం మాత్రమే అమలు చేస్తూ మిగతా వాటిని గాలికి వదిలేశారని మండిపడ్డారు. గవర్నర్ ప్రసంగంపైనా పల్లా పలు వ్యాఖ్యలు చేశారు. దశ, దిశ లేదంటూ గవర్నర్ ప్రసంగాన్ని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అహంకారపూరితంగా వ్యవహరిస్తూ జర్నలిస్టులపైనా కేసులు పెట్టి వేధిస్తోందని ఆరోపించారు. తెలంగాణ అస్తిత్వంపై కాంగ్రెస్ సర్కారు దాడి చేస్తోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోపణలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పందిస్తూ.. విద్యాసంస్థలు నడుపుతున్న పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రభుత్వానికి మంచి సలహాలు ఇస్తారని ఆశించామని, ఆయన మాత్రం అర్థంపర్థంలేని విమర్శలు చేస్తున్నారని అన్నారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలంటూ పల్లాకు హితవు పలికారు. ఉస్మానియా యూనివర్సిటీకి తొలిసారి దళిత వీసీని



నియమించామని, మహిళా వర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టామని గుర్తుచేశారు. గత ప్రభుత్వంలో భాగస్వామి అయిన పల్లా రాజేశ్వర్ రెడ్డి ఏనాడైనా మహిళా యూనివర్సిటీని సందర్శించారా అని నిలదీశారు. విద్యాశాఖపై సమీక్ష జరపడానికి సీఎం రేవంత్ రెడ్డికి సమయంలేదంటూ పల్లా చేసిన ఆరోపణలను భట్టి విక్రమార్క కొట్టిపారేశారు. విద్యాశాఖలో తమ ప్రభుత్వం భారీగా ఉద్యోగాలు కల్పించిందని చెప్పారు. భట్టి విక్రమార్క ఆరోపణలపై పల్లా మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాం (2014-2023) లో 30 మందికి పైగా వీసీలను నియమించినట్లు పేర్కొన్నారు. విద్యాశాఖపై ప్రభుత్వం దృష్టిపెడితే రాష్ట్రవ్యాప్తంగా వెయ్యికి పైగా పాఠశాలలు ఎందుకు మూతపడ్డాయని ప్రశ్నించారు. దాదాపు 2 లక్షల మంది విద్యార్థులు ఎందుకు బడి మానేశారని నిలదీశారు. పేర్లు మార్చడం వంటి చిన్న చిన్న పనులను పెద్దగా చెప్పుకోవడం మాని విద్యాశాఖలో సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేయాలన్నారు. పొరుగు రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పినట్లే కేఆర్‌ఎంబీ నడుస్తోందని ఆరోపించారు. మనకు హక్కుగా రావాల్సిన నీటి వాటాపై పోరాడాలని సీఎం రేవంత్‌రెడ్డికి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సూచించారు.

# తెలంగాణ రైల్వేల సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

బేగంపేట :అమృత్ తెలంగాణ: తెలంగాణ రైల్వేల సమగ్రాభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. ఇందుకోసం ప్రజలు, రాష్ట్ర ప్రభుత్వం కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. బేగంపేట రైల్వే స్టేషన్‌ను పూర్తిగా మహిళా లోకానికి అంకితం చేయనున్నామని వెల్లడించారు. బేగంపేట అమృత్ స్టేషన్ పునరాభివృద్ధి మొదటి దశ పనులను శనివారం కేంద్ర మంత్రి పరిశీలించారు. స్టేషన్ ప్రాంగణంలో పర్యటించి, పనుల తీరును పర్యవేక్షిస్తూ అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా రూ.38కోట్లతో స్టేషన్ పునరాభివృద్ధి పనులు చేపట్టామని, అందులో తొలి విడత రూ.26 కోట్లతో చేపట్టిన పనులు 90శాతం పూర్తయ్యాయని, మరో 5 నుంచి 10 శాతం సుందరీకరణ పనులు మాత్రమే జరగాల్సి ఉందన్నారు. ఆ వెంటనే రూ.12 కోట్లతో రెండో విడత పనులు చేపడతామని వివరించారు. పనులు నిర్వహించే సమయంలో ఇక్కడి నుంచి రాకపోకలు సాగించే రైళ్లు, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ రైల్వేస్టేషన్‌లో సెక్యూరిటీ గార్డుల నుంచి అధికారుల వరకు అందరూ మహిళా ఉద్యోగులే ఉండనున్నారని స్పష్టం చేశారు. బేగంపేట రైల్వే స్టేషన్లో పూర్తి స్థాయి వైఫై సదుపాయాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. స్టేషన్ పరిధిలో వినియోగించిన నీటిని ట్రీట్‌మెంట్ ప్లాంట్ ద్వారా శుద్ధి చేసి నీటిని తిరిగి మొక్కలకు, స్టేషన్‌లోని ఇతర పనులకు వినియోగించేందకు చర్యలు చేపడుతున్నామన్నారు. బేగంపేట రైల్వే స్టేషన్‌కు



ఎంఎంటీఎస్ రైళ్ల కనెక్టివిటీ ఉందని, ప్రస్తుతం ఇక్కడ నుంచి 15వేల మంది ప్రయాణీకులు రాకపోకలు సాగిస్తున్నారని, స్టేషన్ ఆధునీకరణ తరువాత ఈ సంఖ్య రెట్టింపు అయ్యే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. అమృత్ భారత్ పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 40రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి చేస్తున్నామని, అందులో హైదరాబాద్‌లోని బేగంపేట్‌తో పాటు మేడ్చల్, యాకత్‌పురా, నాంపల్లి, కాచిగూడ, ఉందానగర్, మలక్‌పేట, హైటెక్ సిటీ, హఫీజ్‌పేట స్టేషన్లు ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శశిధర్ రెడ్డి, మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మాల జాతరకు 'ప్రభ బండ్లు'

నర్సంపేట :అమృత్ తెలంగాణ: వరంగల్ జిల్లాలో కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి జాతరలో రాజకీయ పార్టీలు ప్రభ బండ్లతో బల ప్రదర్శన చేశాయి. జాతరలో సందర్శనకు వచ్చే జనం, ప్రభ బండ్లు, కోలాటాలు, డప్పు నృత్యాలతో నర్సంపేట-వరంగల్ రహదారి శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారమంతా కిక్కిరిసిపోయింది.. గిర్నిబావి సెంటర్‌లో ప్రధాన రహదారిపై ప్రభ బండ్లను నిలుపుదల చేసి బల ప్రదర్శన దిశగా సాగుతుండటంతో గంటల తరబడి వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ స్థంభించింది. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ ప్రభ బండ్లు పెద్ద సంఖ్యలో చేరుకోగా పోలీసులు నిలుపుదల చేసి ట్రాఫిక్ నియంత్రించే చర్యలు చేపట్టారు. దుగ్గొండి రహదారి నుంచి గిర్నిబావి వరకు బీఆర్‌ఎస్‌కు చెందిన ప్రభ బండ్లు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. రహదారిపై ఉన్న కాంగ్రెస్ బండ్లను జాతర వైపు పంపించకుండా.. తమ బండ్లను పోనివ్వకుండా నిలుపుదల చేయడం ఎంతవరకు సమంజసమని బీఆర్‌ఎస్ కార్యకర్తలు పోలీసులతో వాదించారు. ఈ క్రమంలో ఇరు పార్టీల కార్యకర్తల నడుమ వాగ్వివాదం గొడవకు దారితీయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఏసీపీ కిరణ్‌కుమార్ నేతృత్వంలో పోలీసులు పెద్ద సంఖ్యలో చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చే క్రమంలో లాఠీచార్జి చేసి బీఆర్‌ఎస్ కార్యకర్తలను చెదరగొట్టారు. లాఠీచార్జికి వ్యతిరేకంగా బీఆర్‌ఎస్ కార్యకర్తలు రోడ్డుపై బైటాయించారు. ఆ తర్వాత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రభ బండ్ల వద్దకు చేరుకొని కొబ్బరికాయ కొట్టారు. బీఆర్‌ఎస్ శ్రేణులు పెద్దసంఖ్యలో అక్కడకు వచ్చి రోడ్డుపై డప్పు వాయిద్యాలు, కోలాటాల ప్రదర్శన చేస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. బండ్లతో ఇక్కడి నుంచి వెళ్లాలని చెప్పడంతో పెద్ది పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు వారి ప్రభ బండ్లను ప్రారంభించారు. మరోవైపు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ




జాతర ఊరేగింపులో పాల్గొన్నారు. లక్ష్మీనర్సింహ స్వామిని దర్శించుకొని ఉత్సవాల్లో పాల్గొన్నారు.

పోటాపోటీగా రేవూరి, కొండా ప్రభ బండ్లు

కొమ్మాల జాతరకు పరకాల నియోజవర్గంలోని గీసుకొండ, సంగెం మండలాల నుంచి కొండా వర్సస్ రేవూరి అనుచరులు పోటాపోటీగా ప్రభ బండ్లను తీసుకొచ్చారు. కొమ్మాల సెంటర్ వద్ద ప్రధాన రహదారిపై గ్రూపుల ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, కుడా చైర్మెన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి ప్రభ బండ్లపై కొద్ది దూరం వరకు ఊరేగింపుగా వచ్చారు. పోలీసుల పహారా నడుమ ప్రభబండ్లతో జాతర వద్దకు చేరుకున్నారు.

# పవన్ కళ్యాణ్ కు ప్రకాశ్ రాజ్ కౌంటర్..

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: జనసేన అధినేత పవన్ కళ్యాణ్, నటుడు ప్రకాశ్ రాజ్ మధ్య సెటైర్లు, కౌంటర్లు మళ్ళీ మొదలయ్యాయి. కొన్ని రోజులుగా సైలెంట్ గా ఉన్న ప్రకాశ్ రాజ్ లేటెస్ట్ గా పవన్ కళ్యాణ్ హిందీపై చేసిన వ్యాఖ్యలకు తన ఎక్స్ లో కౌంటర్ ఇచ్చారు. మీ హిందీ భాషను మా మీద రుద్దకండి, అని చెప్పడం ఇంకో భాషను ద్వేషించడం కాదు, స్వాభిమానంతో మా మాతృభాషను, మా తల్లిని కాపాడు కోవడం అని పవన్ కళ్యాణ్ కు ఎవరైనా చెప్పండి ప్లీజ్ జస్ట్ ఆస్కింగ్ అని అని



ప్రకాశ్ రాజ్ బదులిచ్చారు.

# పదోతరగతి బాలికలకు సైకిళ్లు ఇస్తాం

కరీంనగర్ :అమృత్ తెలంగాణ: ప్రభుత్వ పాఠశాలల్లో 10వతరగతి చదువుతూ అవసరం ఉన్న బాలికలు అందరికీ సైకిళ్లను అందిస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ చెప్పారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమం ద్వారా కరీంనగర్ జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీఓ ఫంక్షన్ హాల్లో శనివారం ప్రభుత్వ పాఠశాలల బాలికలు వంద మందికి సైకిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ప్రారంభించి 10సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో సైకిల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఆడపిల్లలు భారం కాదని.. కుటుంబానికి, సమాజానికి భరోసా అని అన్నారు. ఆడపిల్ల పుట్టినప్పటి నుంచి వివాహం అయ్యే వరకు కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. కిశోర శక్తి, బేటీ బచావో - బేటీ పడావో, జన్మోత్సవ్, ముద్ర యోజన వంటి పథకాల ద్వారా ఆడపిల్లలకు అనేక సంక్షేమ పథకాలను అందించిందని వివరించారు. ఆడపిల్ల ఉన్న ఇల్లు పండగ వాతావరణంలో



ఉంటుందన్నారు. రాబోయే విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివే ఆడపిల్లలకు సైకిల్స్ అందిస్తామని తెలిపారు. బాలికల హాస్టల్‌లో వాషింగ్ మిషన్ వంటి ఉపకరణాలు అందిస్తామన్నారు. అంతకుముందు పలు శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. పాఠశాలకు దూరంగా ఉండి సైకిల్ లేని వారిని గుర్తించి వంద మందికి అందజేస్తున్నామని అన్నారు.

# బట్టల దుకాణం నిర్వాహకుల ఆత్మహత్యాయత్నం

వరంగల్ :అమృత్ తెలంగాణ: బట్టల దుకాణం ఖాళీ చేయాలని బ్యాంకు అధికారులు వేధిస్తున్నారంటూ వరంగల్ బట్టల బజార్‌లోని చెల్పూరి బ్రదర్స్ యజమానులు శనివారం ఆత్మహత్యాయత్నం చేసుకున్నారు. ఇంతేజార్‌గంజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చెల్పూరి బ్రదర్స్ క్లాత్ స్టోర్ యజమానులు వేణుకుమార్, ఆనంద్ కొనేండ్ల కిందట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సుమారు రూ.1.50 కోటి రుణం తీసుకున్నారు. ఇటీవల వ్యాపారం సరిగ్గా నడవక ఈఎంఐ కట్టకపోవడంతో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా లీగల్ యాక్షన్ వేయడంతో యాక్షన్‌లో సత్యం అనే వ్యక్తి బట్టల దుకాణాన్ని కొనుగోలు చేశారు. చెల్పూరి బ్రదర్స్ ఖాళీ చేయకుండా.. ఇప్పుడు అప్పుడు అంటూ దాటవేయడం వలన కొన్నవారు కోర్టుకు వెళ్లి ఖాళీ చేయాలని ఆర్డర్ తీసుకొచ్చారు. కోర్టు పోలీస్ ప్రొటెక్షన్ కల్పించాలని చెప్పడంతో ఇంతేజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించారు. ఇంతేజార్‌గంజ్ పోలీసులు వెళ్లి షాపు ఖాళీ చేయాలని చెప్పడంతో రెండ్రోజులు తర్వాత ఖాళీ చేస్తామని షాపు యజమాని చెప్పినట్టు సమా చారం. శనివారం బ్యాంకు అధికారులు వెళ్లి ఖాళీ చేయాలని చెప్పడంతో క్లాత్ స్టోర్ యజమానులైన ఆనంద్, సృజన ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నారు. స్థానికులు గమనించి వెంటనే ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. దీనిపై ఇప్పటి వరకు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయలేదని పోలీసులు తెలిపారు.

# సంస్కార్ స్కూల్ అన్వల్ డే.....

## పోసిటివ్ పేరెంటింగ్ సెమినార్ విజయవంతంగా నిర్వహణ.....

## హాజరైన ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్,



స్కూల్ అన్యువల్ డే ప్రోగ్రాం కు హాజరైన ఎమ్మెల్యే రామారావు పటేల్ను సన్మానిస్తున్న స్కూల్ యజమాన్యం




పిల్లల తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

నిర్మల్ జిల్లా భైంసా మార్చ్16 అమృత్ తెలంగాణ భైంసా పట్టణంలోని బృందావన్ గార్డెన్స్‌లో సంస్కార్ స్కూల్ డే మరియు పోసిటివ్ పేరెంటింగ్ సెమినార్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముదోల్ ఎమ్మెల్యే పవార్ రామరావు పాటిల్, ముఖ్య అతిథిగా హాజరై, తల్లిదండ్రులకు విలువైన సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిల్లలకు మంచి సంస్కారం నేర్పాలని, మొబైల్ ఫోన్లు అందించకూడదని, ఇంట్లో టీవీ చూడకూడదని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లల భవిష్యత్తు మెరుగుపడేలా క్రమశిక్షణ, నైపుణ్యాలు నేర్పించాలి అని పేర్కొన్నారు. సైకాలజిస్ట్ శ్రీహరి తిరునగరి"శాండ్విచ్ పేరెంటింగ్" అనే కాన్సెప్ట్‌ను వివరించి, తల్లిదండ్రులు పిల్లలతో ఎప్పుడు కఠినంగా ఉండాలి, ఎప్పుడు ప్రేమతో మెలగాలి అనే విషయాన్ని వివరించారు. 21వ శతాబ్దపు స్కిల్స్ నేర్పించడం ఎంత ముఖ్యమో తెలిపారు.కార్యక్రమంలో భైంసా మండల విద్యాధికారి సుభాష్, భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ షిండే ఆనంద్ రావు పటేల్, పాల్గొని, విద్యార్థుల భవిష్యత్తు రూపకల్పనలో తల్లిదండ్రుల పాత్రపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ వాడేకర్ లక్ష్మణ్, నరహరి నాయక్, విశ్వక్ సెన్, డాక్టర్ సప



హాజరైన పిల్లల తల్లిదండ్రులు

పండరి, (హ్యూమన్ రైట్స్ ఉత్తర తెలంగాణ చైర్మన్), విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు

# కరెంటు షాక్ తో రైతు మృతి

## మొక్కజొన్నను అడవి జంతువులు పాడు చేస్తుండడంతో పంట రక్షణ కొరకు కరెంటు ప్రమాదవశాత్తు అమర్చిన కరెంటు వైర్లకు తగిలి మృతి.

## తను అమర్చిన కరెంటు వైర్లకే తను బలైన దృశ్యం......

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మార్చ్ 16 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని నషీరాబాద్ గ్రామానికి చెందిన బొందుగుల మల్లయ్య, గ్రామ శివారులో దాదాపు రెండు ఎకరాల వ్యవసాయ భూమిలో మొక్క పంట వేసినాడు పంటను అడవి జంతువులు పాడు చేస్తున్నాయి జంతువుల నుండి పంటను రక్షించుకొనుటకై జి ఐ వైర్ ను చుట్టి దానికి కరెంట్ కనెక్షన్ ఇవ్వడం జరిగింది శుక్రవారం సాయంత్రం పంటకు రక్షణ కొరకు కరెంటు కనెక్షన్ ఇవ్వడానికని ఇంటి నుండి వెళ్ళినాడు శనివారం ఉదయం వరకి ఇంటికి రాకపోయేసరికి తన భార్య చిన్నక్క వ్యవసాయ భూమిలోకి వెళ్లి చూడగా తన భర్త మల్లయ్య, కరెంటు షాక్ తో మరణించడంతో పోలీస్ స్టేషన్ నర్సాపూర్ జి యందు దరఖాస్తు ఇవ్వగా ఎస్సై సాయికిరణ్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టినారు.



వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటుచేసిన కరెంట్ వైర్లకు తగిలి మృతి చెందిన రైతు మల్లయ్య

# రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు....

## టీవీఎస్ ఎక్సెల్ వానాన్ని అజాగ్రత్తగా నడపడం వల్లనే ప్రమాదం....

నిర్మల్ జిల్లా నర్సాపూర్, జి మార్చ్ 16 అమృత్ తెలంగాణ లోకేశ్వరం మండలంలోని ఎదూడుర్, పోట్పల్లి గ్రామానికి చెందిన గంజిగం కార్తీక్,19 శనివారం ఉదయం నిర్మల్ నుండి తన ఇంటికి మోటార్ సైకిల్ పై వెళ్ళుచుండగా ఉదయం 9 గంటల ప్రాంతంలో నశిరాబాద్ గ్రామ మలుపు దగ్గరికి వచ్చేసరికి అంతలో చాక్పల్లి గ్రామానికి చెందిన షాదుల్లా, చాక్పల్లి నుండి నిర్మల్ వైపు తన టీవీఎస్ ఎక్సెల్ ను అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ ఎదురుగా వస్తున్న గంజిగం కార్తీక్ మోటార్ సైకిల్ ను ఢీకొట్టగా కార్తీక్ ఎడమ కాలు విరిగినది వెంటనే ఇరుగుపొరుగువారు చికిత్స గురించి 108 అంబులెన్స్ లో నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినారని తన తండ్రి గంజగం సాయినాథ్, పోలీస్ స్టేషన్ నర్సాపూర్ యందు దరఖాస్తు ఇవ్వగా ఎస్సై సాయికిరణ్, కేసు నమోదు చేసి విచారణ చేపట్టినారు.

# ఇఫ్తార్ విందుకు పాల్గొన్న - బోరంచు శ్రీకాంత్ రెడ్డి



బోరంచు శ్రీకాంత్ రెడ్డి కి స్వాగతం పలుకుతున్న మైనారిటీస్ నాయకులు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని వార్డు నెంబర్ 1 క్రాంతి నగర్ కాలనీలో మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో ఆయన పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులకు రోజా సందర్భంగా ఖార్జుర తినిపించి విందులో పాల్గొనడం జరిగింది. అనంతరం పలువురు మత గురువులను సన్మానించి వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ సర్వమత సారం ఒక్కటేనని, మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ఎండలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో తగు జాగ్రత్తలు పాటిస్తూ రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఆనందోత్సవాల నడుమ జరుపుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మైనారిటీ నాయకులు MD ఇర్ఫాన్ ,SK ముబారక్ (W నెంబర్ 7 మాజీ కౌన్సిలర్), అట్టు తల్వార్ (MIM సీనియర్ నాయకులు), SK ఫరూక్, ఖయ్యూమ్ రజా, MD అజీమ్, MD అజీజ్, మాజీ పట్టణ అధ్యక్షుడు MD వసీముద్దీన్ , మాజీ కౌన్సిలర్ MD ముర్తుజా,MD ఫిరోజ్, డా.మహమ్మద్ ఫౌజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి 28 వ సారి రక్తం దానం

## రక్తహీనతతో బాధపడుతున్న రోగులను ఆదుకుంటున్న కిసాన్ గల్లి పురుషోత్తం...

నిర్మల్ జిల్లా భైంసా మార్చ్ 16 అమృత్ తెలంగాణ భూమరెడ్డి తండ్రి పోతన్న వయసు 50 సంవత్సరాలు విలేజ్ మలేగం . సాయి సుప్రియ హాస్పిటల్ లో రక్తము తక్కువ అవడం వలన డాక్టర్ రజినీకాంత్, సర్ చెప్పగానే తన వంతు సామాజం కోసం సేవ చేస్త అనీ ఫోన్ చెసిన వెంటనే పురుషోత్తం తన సొంత షాప్ వదిలి,సమాజం కోసం ముందుకూ వచ్చి స్పందించి జీవందన్ రక్తనిధి కేంద్రానికి వచ్చి తన అమూల్యమైన ఓ పాజిటివ్ రక్తము ఇవ్వడం జరిగింది . ఒక నిండు ప్రాణాన్ని కాపాడడం జరిగింది. రక్తం ఇచ్చిన దాత పురుషోత్తం అన్న ప్రతేక ధన్య వాదములు. ఇపట్టి వరకు 28 వాసరి రక్తం ఇవ్వడం జర్గిది. ఈలగానే




ప్రతీ ఒక్కరూ ముందుకూ రావాలనీ మనస్సు పూర్తిగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమం లో రవీందర్ , విజయ్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది గోపి పాల్గొన్నారు

# ఓటరు జాబితా ఎన్నికల నిర్వహణ పై శనివారం గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా సమావేశం నిర్వహించారు.







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఓటరు జాబితా, ఎన్నికల నిర్వహణ తదితర వాటితో ముడిపడిన అంశాల గురించి చర్చించేందుకు వీలుగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచనల మేరకు శనివారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి ఫారం 6,7,8 చర్చించారు. 6 ఫారం లో 224 7 లో 40, 8 లో 1054 పెండింగ్ లో ఉన్నా వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని, పొలిటికల్ పార్టీ సమావేశంలో చర్చించిన అంశాలు, రిజిస్టర్లలో నమోదు చేయాలని రెవెన్యు సిబ్బందిని ఆదేశించారు.. ఓటరు జాబితా సవరణకు సంబంధించి కొత్తగా వచ్చిన దరఖాస్తులను వెంటదివెంట పరిశీలిస్తూ సకాలంలో పరిష్కరించాలన్నారు. అలాగే రాజకీయా పార్టీల ప్రతినిధులు BLOs ను నియమించుకోవాలని అన్నారు. మార్చ్ 21 లోగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలనీ ఆదేశించారు ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీఓ వినోద్ కుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ల జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

# గురుకులలో విద్యార్థి ఆత్మహత్యాయత్నం

దుబ్బాక : తల్లిదండ్రులపై బెంగ చెందిన ఓ గురుకుల విద్యార్థి ఉరేసుకొని ఆత్మహత్యా యత్నానికి పాల్పడగా.. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం హబ్సీపూర్ లోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో శనివారం తెల్లవారుజామున జరిగింది. ప్రిన్సిపాల్ గోపాల్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దౌల్తాబాద్ మండలం గువ్వలేగి గ్రామానికి చెందిన బోయిని అఖిల్ (12 ) ఇదే పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు. కొద్దిరోజులుగా తనని ఇంటికి తీసుకెళ్లాలంటూ..

ఖర్చులకు కొంత డబ్బులు పంపాలని తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా కోరాడు. మరి కొద్ది రోజుల తర్వాత తామే వస్తామని చెప్పడంతో మనస్థాపానికి గురైనాడు. శనివారం ఉదయం ఐదున్నర గంటల సమయంలో హాస్టల్ లోని బాత్రూం డోర్ సెట్టుకు నైలాన్ తాడుతో ఉరి వేసుకున్నాడు. గమనించిన తోటి విద్యార్థులు వెంటనే ఉపాధ్యాయుడు యాదగిరి, పీఈటీ తరుణ్ రాజ్ లకు సమాచారం అందించారు. అఖిల్ ను కిందకు దించి దుబ్బాకలోని ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆస్పత్రికి, అనంతరం సిద్దిపేట జిల్లా ఆస్పత్రికి అక్కడి తరలించారు. అక్కడినుండి మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని నీలోఫర్ ఆస్పత్రికి తీసుకెళ్లామని వివరించారు. ప్రస్తుతం విద్యార్థి అఖిల్ ఆరోగ్య పరిస్థితి మెరుగ్గా ఉన్నట్లు ప్రిన్సిపాల్ గోపాల్ రెడ్డి తెలిపారు.

కాగా విషయం తెలుసుకున్న వెంటనే మహాత్మ జ్యోతిబా పూలే ఉమ్మడి మెదక్ జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ గౌతమ్ కుమార్ ఘటన స్థలాన్ని పరిశీలించారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, దుబ్బాక ఎస్ఐ వీ.గంగరాజు తన సిబ్బందితో కలిసి ఘటన స్థలిని పరిశీలించడం జరిగింది. ఘటనకు సంబంధించిన వివరాలను విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.

# నిర్మల్ పోలీస్ మీ పోలీస్



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ నిర్మల్ పోలీస్ మీ పోలీస్ అనే నినాదంతో జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల,ఐపీఎస్ సారథ్యంలో మహిళా పోలీసులు , నారీ శక్తి అనే ఒక కొత్త కార్యక్రమం ఏర్పాటు చేశారు. దానిలో భాగంగా మా జిల్లా లో ఉన్న మహిళా కానిస్టేబుల్స్ అందరూ వారి వారి పరిధిలో గస్తీ, విధులు నిర్వహిస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్, వెహికల్ చెకింగ్, 100 డైల్ కాల్స్, గ్రామాల్లో ఉన్న గ్రామస్తులతో గాంజా,సైబర్ వంటి వాటిపై అవగాహన కార్యక్రమాలు మీకు ఎటువంటి సమస్యలు ఉన్న మేమున్నామంటూ ఆ గ్రామస్తులకు తెలియజేశారు.. ముఖ్యంగా ఈ కార్యక్రమాలన్నీ జిల్లా ASP లు అవినాశ్ కుమార్ ఐపీఎస్, మరియు రాజేష్ మీనా ఐపీఎస్, లు పర్యవేక్షిస్తున్నారు.

# ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలలో విద్యాబోధన చేసేలా రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.







అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ శనివారం నిర్మల్ గ్రామీణ మండలం మేడిపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి ఏఐ ఆధారిత కంప్యూటర్ ల్యాబ్ ను కలెక్టర్ ప్రారంభించారు. విద్యార్థులకు కృత్రిమ మేధస్సు (AI) ద్వారా ప్రాథమిక స్థాయిలో చదవడం, రాయడం, గణితం సబ్జెక్టుల నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యతా ప్రమాణాలతో విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రాజెక్టులో భాగంగా నిర్మల్ జిల్లాలో 16 ప్రభుత్వ పాఠశాలలలో ఏఐ ఆధారిత కంప్యూటర్ ల్యాబ్ లను ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. 3 నుండి 5వ తరగతి విద్యార్థులకు AI ఆధారిత విద్యా యాప్‌లు, ప్లాట్‌ఫామ్‌లు ప్రతి విద్యార్థి అభ్యాస స్థాయిని గుర్తించి, మెరుగుపరిచేందుకు ప్రత్యేక పాటాలను సూచిస్తాయని తెలిపారు. AI ఆధారిత యాప్‌లు కథలు, వీడియోలు, ఆటల ద్వారా పిల్లలలో చదవడం, లెక్కించడం మీద ఆసక్తిని పెంచుతాయని, కృత్రిమ మేధస్సును వినియోగించుకుని, ప్రతి విద్యార్థి ప్రాథమిక విద్యలో నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని కోరారు. ప్రతి విద్యార్థి ఆరోగ్య, విద్యా, ఎదుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతిరోజు మెనూ ప్రకారం నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్నం భోజనం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు, తహసిల్దార్ సంతోష్, ఎంపీడీవో గజేందర్, విద్యాశాఖ అధికారులు సలోని, ప్రవీణ్, లింబాద్రి, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు నాగరాజు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు క్రమబద్ధీకరణకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ ఎల్ఆర్ఎస్ (లే అవుట్ల క్రమబద్ధీకరణ) కు దరఖాస్తు చేసుకున్న వారందరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో మున్సిపాలిటీల పరిధిలలో 17906, గ్రామీణ ప్రాంతాలలో 6680 దరఖాస్తులను రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించేందుకు అర్హమైనవిగా గుర్తించినట్లు తెలిపారు. ఇప్పటికే పలువురు దరఖాస్తుదారులు రిజిస్ట్రేషన్ ఫీజులు చెల్లిస్తున్నారని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల పరిధిలలో ఎల్ఆర్ఎస్ రిజిస్ట్రేషన్ రుసుములో 25 శాతం రాయితీ కల్పించడం జరిగిందని ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులంతా రిజిస్ట్రేషన్ రుసుము చెల్లించాలని తెలిపారు. మార్చి 31 వ తేదీతో లే అవుట్ల దరఖాస్తుల రుసుము చెల్లించే గడువు ముగుస్తుందన్నారు.గడువు ముగిసిన తర్వాత మళ్ళీ రిజిస్ట్రేషన్ చేసుకునేందుకుఅవకాశం ఉండదని, కావున దరఖాస్తు దారులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన రుసుములు చెల్లించాలని ఆ ప్రకటనలో కలెక్టర్ తెలిపారు.

# ఆదిలాబాద్ లో ఘనంగా వినియోగదారుల దినోత్సవం



ఆదిలాబాద్ టౌన్ :అమృత్ తెలంగాణ: పట్టణంలోని వినియోగదారుల హక్కుల కార్యాలయంలో ప్రపంచ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. దీనికి జాతీయ అధ్యక్షులు నవీన్ శర్మ, రాష్ట్ర అధ్యక్షులు రామగిరి హరిబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్. హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ తినిపిస్తూ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం హక్కుల గురించి వివరించారు. ప్రతి ఒక్కరు తమ హక్కులను తెలుసుకోవాలని, వినియోగదారులు ఎవరు కూడా మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు షేక్ ఇర్ఫాన్, మహిళా విభాగం అధ్యక్షురాలు టి హేమావతి,

జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రవణ్, యూసుఫ్ పరీక్, వైస్ ప్రెసిడెంట్లు జి.శివ, మహరాజ్, శ్రీకర్, మల్లేష్, వెంకటేష్, చంద్ ఉన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.

## తలమడుగు, తాంసి పోలీస్ స్టేషన్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

## కోర్టు డ్యూటీ విధులను నిరంతరం పర్యవేక్షిస్తుండాలి.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : మహారాష్ట్రతో సరిహద్దుతో ఉన్నందున అసాంఘిక కార్యకలాపాలకు ఎలాంటి ఆస్కారం ఇవ్వకుండా పూర్తిగా రూపుమాపాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. శనివారం తాంసి మరియు తలమడుగు పోలీస్ స్టేషన్లను సందర్శించి జిల్లా ఎస్పీ సిబ్బంది తగు సూచనలు చేశారు. రెండు పోలీస్ స్టేషన్లో పరిధిలో ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహిస్తూ వాటిని అరికట్టాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదుదారులను గౌరవంగా వ్యవహరిస్తూ రిసెప్షన్ సెంటర్ నందు ప్రతి ఒక్క ఫిర్యాదుని నమోదు చేసుకొని బాధితులకు సత్వర పరిష్కారం అందించే దిశగా కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ ఆవరణ పరిశుభ్రతను కలిగి ఉంచుకోవాలని తెలియజేశారు. వచ్చే ఫిర్యాదుదారులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. రెండు పోలీస్ స్టేషన్లో ఎస్ఐలు జిల్లా ఎస్పీకి పూల మొక్కలు అందజేసి స్వాగతం పలికారు తదుపరి పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించి జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్లో మొక్కలు నాటడం జరిగింది. కోర్టు డ్యూటీ విధులను ఎస్సైలు నిరంతరం పర్యవేక్షిస్తూ కేసుల నందు శిక్షలు పడేవిధంగా కృషి చేయాలని తెలిపారు. నేరస్థులకు శిక్షలు పడినప్పుడే జిల్లాలో జరిగే నేరాల సంఖ్య తగ్గుముఖం పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, ఆదిలాబాద్ గ్రామీణ సీఐ కె ఫణిదర్, ఎస్సైలు ధడక రాధిక, అంజమ్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై సర్వే



జన్నారం : అమృత్ తెలంగాణ:మండలం లోని దర్మరం గ్రామంలో పాత గూడెం, స్కూలు వాడు వద్ద తీవ్రమైన మంచినీటి సమస్యలలతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారని ఆ సమస్యను పరిష్కరించాలని సీపీఐ(ఎం) మంచిర్యాల జిల్లా కమిటీ సభ్యులు కొండగుర్ల లింగన్న అన్నారు. శనివారం పార్టీ ఆధ్వర్యంలో గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రేషన్ కార్డులు, ఉపాధి హామీ పథకం జాబ్ కార్డులు,లేవని గ్రామాల్లో ఎక్కువమంది ఉన్నారని వెంటనే ఆ సమస్యలను ప్రభుత్వం అధికారులు పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. అలాగే ఇల్లు లేక చాలామంది బాధపడుతున్నారని ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రజా సమస్యల వెంటనే పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపువేరకు ఈ సర్వేను నిర్వహిస్తున్నామన్నారు. మార్చి నెల మొత్తం సర్వేలు నిర్వహించి ప్రజా సమస్యలను వెలికి తీసి వాటిపై పోరాటాలు చేసి సమస్యలను పరిష్కరించే దిశగా పార్టీ పనిచేస్తుందని అన్నారు. అలాగే సమస్యల పరిష్కారానికి పోరాటాలు ఆందోళనలు చేస్తామని హెచ్చరిస్తున్నామన్నారు. ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చినటువంటి వాగ్దానాలు అమలు చేయాలని ఆరు గ్యారెంటీలు, రైతు రుణమాఫీ, రైతుబంధు పోడు భూములకు

పట్టాలు గ్రామీణ ప్రాంతంలో వేసవి వస్తున్నా సందర్భంగా తీవ్రమైన మంచినీటి కొరత వీటన్నిటిని పరిష్కారం వెంటనే ప్రభుత్వం చేపట్టాలని సందర్భంగా లింగన్న డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు. జన్నారం సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు అంబటి లక్ష్మణ్, రైతుసంఘం మండలం కార్యదర్శి దుర్గం దుర్గా ప్రసాద్ తదితరులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అమలు అయ్యేంత వరకు ఎమ్మార్పీఎస్ పోరాటం ఆగదు.

## అరెల్లి మల్లేష్ మాదిగ.ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు..




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఈరోజు ఆదిలాబాద్ జిల్లా కేంద్రం.. కలెక్టర్ కార్యాలయం ఎదుట 4 రోజు ఎమ్మార్పీఎస్ రిలే నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించకుండా ఉద్యోగాలు భర్తీ చేస్తున్న రేవంత్ రెడ్డి మాదిగ నిరుద్యోగులకు తీరని అన్యాయం చేశారు.. సుప్రీంకోర్టు తీర్పును అమలు చేస్తామని దాని ప్రకారమే ఉద్యోగాలు నియమిస్తామని నిండు శాసనసభలో మాట్లాడిన తన మాటకు తానే విలువనివ్వలేదు. మాలల ఒత్తిడి మేరకు.. గ్రూప్ 1,2,3 హాస్టల్ వెల్ఫేర్ ఉద్యోగాలు భర్తీ చేసి మాదిగ నిరుద్యోగుల కడుపు కొట్టిన రేవంత్ రెడ్డి.. రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదని.. హెచ్చరిస్తున్నాము మాదిగ జాతి అండతో ఈ స్థాయికి ఎదిగినని అనేక సందర్భాలలో మాటలు చెబుతూ భ్రమలో పెట్టే మాటలు మాట్లాడి నేడు అదే జాతిని పాతాళంలోకి అనగదొక్కడం దుర్మార్గమైన చర్య.. మాదిగల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి ఇచ్చే ప్రతి ఉద్యోగాలలో రిజర్వేషన్ల ప్రకారంగా వాటను సమానంగా పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నేతృత్వంలో ఎంతటి పోరాటాల కైనా త్యాగాలకైనా సిద్ధమని సీఎం రేవంత్ రెడ్డి సర్కారులు హెచ్చరిస్తున్నాము.. నిరసన దీక్షలో పాల్గొన్నవారు.. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇండ్ల ఎల్లన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బారుకుంట సుభాష్ మాదిగ, జిల్లా కార్యదర్శిలు. తరుడి శ్రీను మాదిగ, దర్శనాల పోచన్న మాదిగ, జిల్లా నాయకులు, దాసరి అశోక్ మాదిగ, భూమన్న, గంగన్న, ముక్కెర ప్రభాకర్ యాకర్పల్లి పోచన్న రేంజర్ల రవి మంగళరపు అశోక్, పుల్లూరి రవి, సిరికొండ ప్రమోద్, దయాకర్, నేరెళ్ల రవి, తోట గౌతమ్, సుద్దాల రవికాంత్, సాకి పెల్లి రవి, తాంసి, బీంపూర్ మండలాల నాయకులు పెద్ద ఎత్తున దీక్షలో పాల్గొన్నారు..

# తీవ్రంగా వెంటాడుతున్న మంచి నీళ్ల సమస్య..




కుబీర్ :అమృత్ తెలంగాణ: పట్టణాలతో పాటు మారుమూలలలో ఉన్న ప్రతి ఒక్క గ్రామాలకు ఇంటి ఇంటికి నీళ్లు అందించాలనే ఉదేశ్యంతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం లక్షల రూపాయల నిధులు ఖర్చు చేసి మిషన్ భగీరథ పథకం ప్రవేశపెట్టింది. అయితే ప్రతి ఒక్క ఇంటికి నీళ్లు అందిస్తామని చెప్పి ఒక్క ఇంటికి కూడా చుక్క నీళ్లు అందించలేకపోయింది. దింతో పథకం ప్రారంభం నుంచే పైపులైన్ పనులు నాసిరకంగా చెపట్లడంతో గ్రామాల్లో సరిగ్గా నీళ్లు అందడం లేదని మహిళలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కుబీర్ మండలంలోని పార్డి ( బి ) గ్రామంలో రోజు రోజుకు పెరుగుతున్న ఎండలతో త్రాగు నీటి సమస్య తీవ్రంగా వెంటాడుతుంది. అదే విదంగా గ్రామంలో లక్షలతో నిర్మించిన ఓ హెచ్ ఎస్ ఆర్ ట్యాంక్ లో నీళ్లు లేక అవి అలంకార ప్రాయంగా మారాయి. గ్రామంలో బోర్ నుంచి నీళ్లు మినీ వాటర్ ట్యాంక్ లకు సరఫరా కావడం లేదు. నీటి కోసం రాత్రి నిద్ర లేకుండా గంటల తరబడి మహిళలు, ప్రజలు బారులు తీరారు.

నీటి సమస్య ఉందని గ్రామంలో పలు మార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నత స్థాయి అధికారులైన గ్రామమలో నీటి సమస్యను తీర్చాలని గ్రామస్తులు కోరుచున్నారు.

# బాల్యం నుండే వినియోగదారుల హక్కులపై అవగాహన కల్గి ఉండాలి

భువనగిరి :అమృత్ తెలంగాణ: విద్యార్థి దశ నుండే వినియోగదారుల హక్కులపై అవగాహన పెంచుకొని, మోసాలకు గురి కాకుండా ఉండాలని వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ పిలుపునిచ్చారు. శనివారం బొమ్మలరామారం మండలం మేడిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో జరిగిన ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం-2025cఅవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ప్రతి వస్తువు కొనుగోలు చేసినప్పుడు ఎం.ఆర్.పి. రేటు కంటే ఎక్కువ చెల్లించరాదన్నారు. వస్తువు తయారు చేసిన తేదీ, పనిచేసే తేదీ, బ్యాచ్ నెంబర్ చూసుకొని కొనుగోలు చేయాలని అన్నారు. వస్తువు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా దానికి సంబంధించిన బిల్లును అడిగి తీసుకోవాలని ఆయన కోరారు."1986, మరియు 2019 వినియోగదారుల హక్కుల రక్షణ చట్టాలపై" ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం వినియోగదారులను చైతన్య పరిచే "వినియోగదారుల హక్కుల కరపత్రం" ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జూన్ విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు జిట్టా భాస్కర్ రెడ్డి, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు జి. చంద్రశేఖర్ రెడ్డి, మేడిపల్లి పంచాయతీ కార్యదర్శి బోగ గణేష్, ఉపాధ్యాయులు సత్తయ్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోటెత్తిన భక్త జనం

## హరి నామ స్మరణతో మార్మోగిన దేవరంపాడు ఆలయం

## స్వామివారి హుండీ ఆదాయం రూ 13,47,259







రాజుపాలెం,అమృత్ తెలంగాణ: మార్చ్ 15. దేవరంపాడు నేతి వెంకన్న స్వామి మూడో శనివారం తిరణాళ్ళ అత్యంత వైభవంగా జరిగింది. వేకువ జాము నుండి భక్తులు బారులు తీరారు, ఆలయ కార్యనిర్వహణాధికారి సురేష్ తిరుణాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అవాంతరాలు లేకుండా ఏర్పాటు చేశారు. స్వామివారి హుండీ ఆదాయం రూ 13,47,259 వచ్చినట్లు తెలిపారు.

అష్టోత్తరం ద్వారా రూ 19,340

తలనీలాల ద్వారా రూ 21,750

శీఘ్ర దర్శనం ద్వారా రూ 1,86,100

స్పెషల్ దర్శనం ద్వారా 64,420

విరాళముల ద్వారా రూ 1,45,200

లడ్డు ప్రసాదం ద్వారా రూ 1,54,800

హుండీల ద్వారా రూ 7,55,649 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. ఎండ వేడి నుండి భక్తులకు రక్షణ కోసం పిడుగురాళ్ల కు చెందిన భక్తులు మజ్జిగ మంచినీరును ఉచితంగా పంపిణీ చేశారు.

# 9 నెలల పాలనలో ఎంతో అభివృద్ధి



పాలకొల్లు : అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ తొమ్మిది నెలలపాలనలో అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున జరుతున్నాయని జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు మండలం ఉల్లంపర్రు గ్రామంలో రూ. 8.34 లక్షలతో కొంతేరు ఛానల్‌పై మట్టి పూడిక తొలగింపు పనులను మంత్రి నిమ్మల శనివారం ప్రారంభించారు. మంత్రి పొక్లైన్‌ను స్వయంగా నడిపి పంట కాలువలో మట్టి పూడిక తొలగింపు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడివికి కంచుకోటగా ఉన్న ఈ గ్రామంలో మొత్తంగా రూ. 2.80 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనుల గురించి వివరించారు. రైతు బిడ్డగా రైతాంగానికి అవసరమైన పనులు చేపట్టేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఎకరానికీ సాగునీరందేలా పనులు చేపడుతున్నామన్నారు. అన్నదాతలు పొలం వెళ్లేందుకు గ్రావెల్ రోడ్ల నిర్మాణాలను చేపడుతున్నామని చెప్పారు. గత జగన్ ప్రభుత్వం వ్యవసాయాన్ని, రైతులను గాలికి వదిలేసిందన్నారు. కొందరు మహిళలు గత ప్రభుత్వంలో తమ గ్రామానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న నక్కలతిప్పలో నిరుపయోగంగా ఉండే ఇళ్ల స్థలాలు ఇచ్చారని, తమ గ్రామంలోనే స్థలాలు ఇప్పించాలని మంత్రి రామానాయుడును కోరారు. పనికిరాని స్థలాలు ఎందుకు తీసుకున్నారని, ఆనాడే వద్దంటే మన ప్రభుత్వంలో ఇచ్చే వాళ్లమని మంత్రి తెలిపారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యతిస్తూ పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిఇ ఇ నారాయణరావు, ఎఇ.శ్రీనివాస్, పాలకొల్లు డిస్ట్రిబ్యూటర్ కమిటీ అధ్యక్షుడు పెనుమత్స రాంబధ్రరాజు, సాగునీటి సంఘాల అధ్యక్షులు టి.కృష్ణ, మాత రత్నరాజు, ఇంటి శ్రీరాముడు, దేవరపు దొరబాబు, పాసర్ల వెంకటరమణ, పాసర్ల సింహాచలం, రావాడ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సుందరపల్లి రాష్ట్రానికే ఆదర్శం

చల్లపల్లి (కృష్ణా జిల్లా) : అమృత్ తెలంగాణ:పరిశుభ్రతలో స్వచ్ఛ సుందరపల్లి రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందని, దీన్ని జిల్లాలోని ప్రతి పంచాయతీ స్ఫూర్తిగా తీసుకొని స్వచ్ఛ జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డికె బాలాజీ కోరారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం చల్లపల్లి పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ బాలాజీ పాల్గని పరిసరాలను శుభ్రం చేశారు. తడి, పొడి చెత్త సేకరణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా 'స్వచ్ఛ సుందరపల్లి' కార్యక్రమం ద్వారా వందల మంది కార్యకర్తలు స్వచ్ఛందంగా ప్రతిరోజూ ఉదయం కొంత సమయాన్ని కేటాయించి చల్లపల్లి పట్టణాన్ని నిత్యం శుభ్రం చేసుకుంటూ రాష్ట్రంలో అందరికీ ఆదర్శంగా నిలిచారని తెలిపారు.



# ఆప్కాస్ రద్దును విరమించుకోవాలి

ఆమదాలవలస : అమృత్ తెలంగాణ: ఆప్కాస్ రద్దును ప్రభుత్వం విరమించుకోవాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.బలరాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని ఐ.జె నాయుడు కాలనీలో మున్సిపల్ కార్మికుల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆప్కాస్‌ను రద్దు చేసి, ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించాలని ప్రయత్నాలు చేస్తోందని చెప్పారు. 17 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వ ఒప్పందాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ సిఫార్సులను ఆర్థిక శాఖ ఆమోదించకుండా కూటమి ప్రభుత్వం వెనక్కి పంపడం దుర్మార్గమన్నారు.

## ఆ కామెంట్స్ నన్ను బాధించాయి అంటున్న జాన్వీ కపూర్......



బాలీవుడ్ లో అతిలోక సుందరి శ్రీదేవి కూతురు అనే బ్రాండ్ ఇమేజ్ తో హీరోయిన్ గా అడుగుపెట్టిన అందాల భామ జాన్వీ కపూర్. ఈ అమ్మడు కెరియర్ ఆరంభం నుంచి కమర్షియల్ సినిమాలు కంటే కథాబలం ఉండి తనని తాను ఎస్టాబ్లిష్ చేసుకునే సినిమాలే ఎక్కువగా చేస్తూ వస్తుంది. రెండో సినిమానే ఏకంగా బయోపిక్ కథని ఎంపిక చేసుకొని అందరికి షాక్ ఇచ్చింది. ఈ మూవీతో కూడా ఆమె మెప్పించింది. ఇక ఫిమేల్ సెంట్రిక్ కథలతో ఈ అమ్మడు వరుస సినిమాలు చేసుకుంటూ వెళ్తుంది. ఇప్పుడు కమర్షియల్ సినిమాల వైపు దృష్టి పెడుతుంది. నటిగా తనని తాను ప్రూవ్ చేసుకోవడంతో కమర్షియల్ హీరోయిన్ గా ఎస్టాబ్లిష్ అయ్యే ప్రయత్నం మొదలు పెట్టింది. ఇదిలా ఉంటే తాజాగా ఈ అమ్మడు ఓ ఇంటర్వ్యూలో తన కెరియర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకుంది. సినిమా ఇండస్ట్రీలోకి నటిగా అడుగుపెట్టిన ఆరంభంలో చాలా మంది తనని నెపోకిడ్ అంటూ సోషల్ మీడియాలో దారుణంగా విమర్శిస్తూ కామెంట్స్ చేసేవారు. నటన రాకుండా ఎందుకు హీరోయిన్స్ అయిపోతారో అంటూ వేధించారు. ఆ కామెంట్స్ చూసినపుడు తీవ్రంగా బాధేసింది. కొన్ని సందర్భాలలో ఆ కామెంట్స్ చూసి కన్నీళ్లు వచ్చేవి. ఎంత బెటర్ గా నటించి మెప్పించే ప్రయత్నం చేసిన కూడా ప్రతి సారి కూడా నెపోకిడ్ ఆమె విమర్శలు వినిపిస్తూ ఉండేవి. తల్లిదండ్రులు సెలబ్రిటీలుగా వారి పిల్లలు సెలబ్రిటీలుగా నటిగా కెరియర్ ఎంచుకొకూడదా అని వారి విమర్శలు చూసినపుడు అనిపించేది.

# ఆ మహిళలతో ఉండటం ఆనందంగా ఉంది - అడవి శేష్



టాలీవుడ్ లో తన మార్క్ స్టోరీ టెల్లింగ్ తో ఎంతో పేరు తెచ్చుకున్నాడు అడవి శేష్. ప్రత్యేక కథలతో థ్రిల్లింగ్ సస్పెన్స్ నేపథ్యంలో సినిమాలు తీస్తూ హిట్ మీద హిట్ కొడుతున్నాడు. తాజాగా హిట్-2తో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నాడు ఈ టాలర్ స్టార్. తాజాగా ఈ హీరో తన ఇన్‌స్టా వేదికగా చేసిన ఓ పోస్టు చాలా మందిని ఆకట్టుకుంటోంది. అందులో అడవి శేష్ తో పాటు బాలీవుడ్ డైరెక్టర్ ప్రొడ్యూసర్ కొరియోగ్రాఫర్ అయిన ఫరాఖాన్ బుట్ట బొమ్మ పూజా హెగ్డేతో కలిసి ఉన్న పిక్ ను పోస్టు చేశారు. ఫరాఖాన్ డైరెక్టర్ గా అడవి శేష్ - పూజా హెగ్డే హీరోహీరోయిన్లుగా ఓ సినిమా తెరకెక్కనుందని అనుకుంటే పొరబడినట్లే. ఎందుకంటే వీరు కలిసింది సినిమా కోసం కాదు. హైదరాబాద్ లో జరిగిన ఫిక్కీ సమావేశానికి వీరు హాజరయ్యారు. ఓ పిక్ లో అడవి శేష్ ఫరాఖాన్ పూజా హెగ్డేతో పాటు ఫిక్కీ ఫ్లో మాజీ ప్రెసిడెంట్ పింకీ రెడ్డితో కలిసి కనిపించారు. మరో పిక్ లో అడవి శేష్ ఫరాఖాన్ పింకీ రెడ్డి ఉన్నారు. ఈ రెండు పిక్స్ పోస్టు చేసిన అడవి శేష్.. వీరితో అద్భుతమైన సమయాన్ని గడిపినట్లు క్యాప్షన్ ఇచ్చారు. సూపర్ వైబ్రంట్ ఫరా ఖాన్ లవ్లీ పూజా హెగ్డే లాంటి విజయవంతమైన విద్యావంతులైన మహిళలతో కలిసి సమావేశంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని పోస్టులో పేర్కొన్నాడు. ఈ యంగ్ హీరో వరుస విజయాలు అందుకుంటూ దూసుకుపోతున్నాడు. గూఢచారి ఎవరు మేజర్ తో హ్యాట్రిక్ విజయాలు సాధించిన అడవి శేష్.. ఇప్పుడు డబుల్ హ్యాట్రిక్ పై కన్నేశాడు. ఈ క్రమంలో ఇటీవలె హిట్-2 తో మరో భారీ సక్సెస్ ఖాతాలో వేసుకున్నాడు. దీంతో తదుపరి రెండు సినిమాలతోనూ హిట్లు అందుకుని డబుల్ హ్యాట్రిక్ నమోదు చేయాలని ప్లాన్ వేశాడు. ఈక్రమంలోనే గూఢచారికి సీక్వెల్ గా జీ-2 ను పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కిస్తున్నట్లు ప్రకటించారు. మేజర్ తో దక్కిన పాన్ ఇండియా క్రేజ్ ని ఎన్ క్యాష్ చేసుకునేలా ఈ సీక్వెల్ ప్లాన్ చేస్తున్నారు.

# జిగేల్ అనిపించేలా నిధి సోషల్ సోయగాలు..!



ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ సినిమాల లెక్క ఎలా ఉన్నా సోషల్ మీడియాలో మాత్రం విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది. ఇస్మార్ట్ శంకర్ తర్వాత కేవలం ఒకటి రెండు సినిమాలే చేసిన అమ్మడు ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో హరి హర వీరమల్లు సినిమాలో నటిస్తుంది. ఆ సినిమాపై చాలా హోప్స్ పెట్టుకుంది నిధి. గల్లా అశోక్ డెబ్యూ మూవీ హీరో లో నటించిన అమ్మడు మరో సినిమాకు సైన్ చేయలేదు. తమిళ్ లో సినిమాలు కొన్ని చేసి అక్కడ క్రేజ్ ఏర్పరచుకుంది. అయితే తెలుగులో ఛాన్స్ లు రాక చేయట్లేదా లేక వచ్చిన అవకాశాలను అమ్మడు కాదంటుందా అన్నది తెలియాల్సి ఉంది.పవన్ సినిమా తప్ప నిధి అగర్వాల్ మరో తెలుగు సినిమాకు సైన్ చేయలేదు. ఇక సినిమాలతో సంబంధం లేకుండా అమ్మడు సోషల్ మీడియాలో రెచ్చిపోతుంది. నిధి అగర్వాల్ ఫోటో షూట్ సోషల్ మీడియా ఫ్యాన్స్ కి స్పెషల్ సర్ ప్రైజ్ అందిస్తున్నాయి. లేటెస్ట్ గా నిధి తన క్రేజీ లుక్స్ తో మరోసారి తన ఫ్యాన్స్ అండ్ ఫాలోవర్స్ ని బుట్టలో వేసుకునే ప్రయత్నం చేసింది. స్లీవ్ లెస్ జాకెట్.. తొడలు కనిపించేలా మిడ్డితో అమ్మడి ఫోటో షూట్ అదరహో అనిపిస్తుంది. అలా క్యూట్ గా చూస్తున్నా తన చూపుల మాయలో పడిపోయి ప్రేక్షకులు గిల గిల తన్నుకుంటున్నారని చెప్పొచ్చు. నటిగా తనని తాను ప్రూవ్ చేసుకోవాలనే తాపత్రయం ఉన్నా అవకాశాలు పెద్దగా లేకపోయే సరికి సోషల్ మీడియాలో ఫోటో షూట్స్ తో రెచ్చిపోతుంది అమ్మడు. అంతేకాదు సోషల్ మీడియాలో తనకున్న ఈ క్రేజీ ఫాలోయింగ్ చూసి ఆమెతో ప్రొడక్ట్ ప్రమోషన్స్ చేయించుకుంటున్నారు. వాటి వల్ల కూడా ఆదాయం వస్తుండటంతో అమ్మడు అలా కూడా సంపాదిస్తుంది. ఇన్ స్టాగ్రాం ఓపెన్ చేస్తే చాలు నిధి తన యాడ్స్ తోనే కెరీర్ కొనసాగిస్తుందని అనిపిస్తుంది. వీరమల్లు సినిమా రిలీజ్ అయ్యాక ఏమన్నా మళ్లీ తెలుగులో నిధి అగర్వాల్ బిజీ అయ్యే ఛాన్స్ ఉందేమో కానీ ప్రస్తుతం నిధి కేవలం సోషల్ మీడియాతోనే టైం పాస్ చేస్తుంది. ఆమెను ఇన్ స్టాగ్రామ్ లో చూసి సంతృప్తి చెందుతున్న ఫ్యాన్స్ కూడా ఉన్నారు. అందుకే నిధి గేర్ మార్చి తన సినిమాల వేగాన్ని పెంచితే ఈ క్రేజ్ డబుల్ అయ్యే ఛాన్స్ ఉంటుంది. మరి నిధి అగర్వాల్ తన సినిమాల విషయంలో ఆలోచన మార్చుకుంటుందా లేదా అన్నది చూడాలి.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# ప్రియాంక జవాల్కర్ .. హద్దులు దాటేస్తోందిగా..



యంగ్ హీరోయిన్ ప్రియాంక జవాల్కర్ తెలుగు అభిమానులకు పరిచయం అవసరం లేని పేరు. ఇక ఈ ముద్దుగుమ్మ గ్లామర్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తొలిచూపులతోనే గుండెల్ని కొల్లగొట్టే అందం ఆమె సొంతం. అచ్చమైన తెలుగు హీరోయిన్ గా ప్రేక్షకులను అలరిస్తోంది. అలా ఓ వైపు సినిమాలు మరో వైపు హాట్ హాట్ సొగసులతో కుర్ర కారు గుండెల్ని పిండేసేలా రచ్చ చేస్తోంది. గ్లామర్ విందుతో మతులు పోగొట్టే ఈ బ్యూటీ.. అదిరిపోయే అవుట్ ఫిట్ లో దర్శనమిస్తూ రోజు రోజుకూ మరింతగా మతులు పోగొడుతోంది.ఈ మధ్య తగ్గేదే లేదు అంటూ యమా ఉషారెక్కిస్తుంది అభిమానులను. నిత్యం సోషల్ మీడియాలో ఆక్టివ్ గా ఉంటూ హాట్ ట్రెండీ లో ఫోజులిస్తోంది. హాట్ క్లీవేజ్ షోతో మత్తెక్కిస్తోంది. రోజు రోజుకీ తెగ మెరిసిపోతూ కవ్వ్ కవ్విస్తోంది. అందం అంత నాదగ్గరే ఉందంటూ తెగ ఎక్సపోసింగ్ చేస్తూ కుర్ర కారుకి చమటలు పట్టిస్తుంది. ట్రెడిషనల్ వేర్ ట్రెండీ వేర్ లో దర్శనమిస్తూ ఫాలోయర్స్ ను ఊర్రూతలూగిస్తోంది. తాజాగా మరో కొత్త ఫోటో షూట్ ను పోస్ట్ చేసింది. ఇవి చూస్తుంటే ప్రస్తుతం ప్రియాంక దుబాయ్ లో ఉన్నట్టు తెలుస్తోంది. వేకేషన్ కోసం అక్కడికి వెళ్లిందా? లేదా ఏమైనా చమూవీ షూటింగ్ కోసం వెళ్లిందా? అన్నది క్లారిటీ లేదు.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com